సైద్ధాంతిక వ్యవస్థను నాశనం చేయడం

ఎవరి తరం కాదు

అమిత్ షా వ్యాఖ్యలు ఆక్షేపణీయం - శ్రీలంక విజయం వామపక్షాలకు శుభపరిణామం

- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

"దేశంలో వామపక్ష శక్తులను అంతమొందిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. వ్యక్తులను తుదముట్టించ వచ్చునేమో కానీ... రాజకీయ సైద్ధాంతిక వ్యవస్థను నాశనం చేయడం ఎవరి తరం కాదు. అమిత్ షా కత్తితో సావాసం చేస్తున్నాడు. ఆయన దానికే బలైపోవడం ఖాయం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతం ఎన్నో ఆటు పోట్లుకు గురై నిలదొక్కుకుంటోంది. శ్రీలంక ఎన్నికల్లో ఎర్ర జెండా రెపరెప లాడటం ఇందుకు నిదర్శనం.ఈ విజయం వామపక్ష పార్టీలకు శుభ పరిణామం." అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు.

వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 25 సెప్టెంబరు 2024 8 పేజీలు

రాష్ట్ర ప్రజలపై...

స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలి

- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : అక్టోబర్ 4వ తేదీ నుంచి జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్స వాలను దిగ్విజయంగా జరిగేలా, రాష్ట్ర ప్రజలపై తిరుమల శ్రీవారి కరుణా కటక్షాలు, ఆశీ ర్వాదాలు ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు.శ్రీవారి దర్శనానంతరం రంగనాయక మండపం నందు మంత్రికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో

2

ప్రజా సమస్యలు తెలుసుకుని

పరిష్కరించడమే లక్ష్యం

- కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రజా సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ప్రజా ప్రభుత్వం
- ఇది మంచి ప్రభుత్వంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

2లో

ముక్కంటి ప్రసాదాలూ కల్తీ అయ్యాయా...?

- పరీక్షలు లేవు... పరిశీలన లేదు...
- అజమాయిషీ అంతకన్నా లేదు
- నాణ్యత ప్రమాణాలు అంతంత మాత్రమే

- వార్త 2 లో

యువతకు ఉద్యోగ కల్పనకు

భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు

- జిల్లా కలెక్టర్

చిత్తూరులో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన

2లో

స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) ఆశీర్వచనం పలుకగా అదనపు ఈఓ ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్ర పటాన్ని అందచేశారు.శ్రీవారి దర్శనా నంతరం ఆలయం వెలుపల మీడియా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల అతి పవిత్రమైన పుణ్యక్షేత్రమని హిందువులు నిత్యం ఆరాధించి స్వామివారి కరుణాక టాక్షాల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి హిందూ సమాజమంతా కూడా ఆరాధి స్తోందని అటువంటి పుణ్యక్షేత్రంలో ఇవాళ ఆ దేవదేవుని దర్శించి జరగబోయేటటువంటి బ్రహ్మో త్సవాలని దిగ్విజయంగా జరిగేలా స్వామివారు ఆశీర్వదించాలని కోరుకున్నానని తెలి పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలతో స్వామివారికి సమర్పించుకోవడానికి అనుమతిని ప్రసాదిం చమని స్వామి వారిని వేడుకొని అక్టోబర్ 4వ తారీఖున ప్రారంభం అయ్యేటటువంటి శ్రీవారి బ్రహ్మో త్సవాలకి రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబునాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించు సాంప్రదా యబద్ధమైన, ఆగమ శాస్త్ర ప్రకారం పవిత్ర మైన టువంటి కార్యక్రమంలో పాల్గొనడం జరుగు తుందని తెలిపారు. అక్టోబర్ 4వ తారీఖు నుంచి 12వ తారీకు వరకు జరిగేటటువంటి బ్రహ్మోత్సవాలకు లక్షలా దిగా వచ్చేటటువంటి భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు దేవదేవుని యొక్క దర్శన భాగ్యం ఆయన ఆశీస్సులు అందరికి కలిగే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటు వంటి ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలని, సౌభాగ్యాలను ప్రతి కుటుంబంలో ఉండే విధంగా దీవించమని స్వామి వారిని ప్రార్థించుకొని ఈ యొక్క బ్రహ్మోత్సవాల కార్యక్ర మాన్ని ప్రత్యక్షం గా అధికా రులతో సమీక్షించి జరుగుతున్నటువంటి ఏర్పాట్లని పర్యవేక్షించి ఇంకా ఏమైనా చేయాల్సి ఉన్నాయ అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా పరిశీలనకు రావడం జరిగిందని అలాగే స్వామివారి దర్శనం, అధికారులతో సమీక్ష పూర్తయిందని స్వామి వారి యొక్క ఆశీస్సులు సంపూర్ణంగా హైందవ సమాజం మీద ఉండేలా ప్రగాఢ మైన విశ్వాసంతో దేవదేవుని ఇవాళ దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గ సభ్యులు అధికారులతో సమీక్ష చేసిన తర్వాత ఈ తిరు మల ఆలయం యొక్క ఎగ్జిక్యూటివ్ అధికారి అయిన శ్యామల రావు, అలాగే అదనపు ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకయ్య చౌదరి మరియు ఇతర అధికారులతో మాట్లాడి ఉన్నటు వంటి నివేది కలను ఆధారం చేసుకుని ముఖ్యమంత్రి గారు ఇప్పటికే సిట్ ను తిరుమల లడ్డు అంశంపై వేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఏం జరిగిందన్న విష యం సిట్ ఇచ్చిన నివేదికలో బయటపడుతుందని తెలిపారు. రాబోవు బ్రహ్మోత్సవాలపై దృష్టి పెట్టి, పవిత్రమైనటువంటి ఆలోచనతో ఆగమ పండితుల యొక్క నివేదికలతో, వారి సూచనల తోటి తిరిగి శాంతిని చేకూర్చే హోమాలను నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్నామని తెలిపారు. స్వామి వారి యొక్క అన్న ప్రసాదం దగ్గర నుంచి లడ్డు ప్రసాదాలు ఇతర ప్రసాదాలు నైవేద్యంగా ఇచ్చేటటువంటి అన్ని ప్రసాదాలు కూడా స్వచ్ఛతతో ఉండాలని ఏ ఒక్కటి తేడా జరిగినా ఉపేక్షించేది లేదని ముఖ్య మంత్రి వర్యులు తెలిపారన్నారు. అదేవిధంగా అధికార యంత్రాంగం ఆ దిశలో పనిచేయాలని సూచించారు. ఎలాంటి అపవిత్ర కార్యక్రమం తిరుమలలో జరగనివ్వమని ఒకవేళ జరిగితే ఉపేక్షించేది లేదన్నారు.

భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు

విశాలాంధ్ర –చిత్తూరు: యువతకు ఉద్యోగ కల్పనకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని డిఆర్‌డిఏ మీటింగ్ హాల్ నందు డి ఆర్ డి ఏ ఆధ్వర్యం లో నిర్వహించిన జాబ్ మేళా కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన లో భాగంగా సీడాప్ ,డిఆర్‌డిఏ ద్వారా సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాలో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ గ్రూప్, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏ జి ఎస్ హెల్త్ సర్వీసెస్, ఖజానా జువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్రియా టెక్నాలజీస్ సంస్థలు పాల్గొన్నాయని అన్నారు. యువత ప్రభుత్వ, బ్యాంకింగ్, ప్రైవేట్ ఉద్యోగాలు లాంటివి సాధించే వరకు నిరంతరం ప్రయత్నిస్తుండాలని అన్నారు. భవిష్యత్తులో జాబ్ మేళా ద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న ఉద్యోగమైనా నిజాయితీతో పని చేయాలని, చేస్తున్న పనిలో నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాకు 190 మంది అభ్యర్థులు హాజరు కాగా 88 మంది ఉద్యోగాలు పొందారని, ఇందులో డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు 7 మంది, ముత్తూట్ గ్రూప్ కు 20 మంది, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు 24 మంది, ఏ జి ఎస్ హెల్త్ సర్వీసెస్ కు 8 మంది, ఖజానా జువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు 15 మంది, క్రియా టెక్నాలజీస్ కు 14 మంది ఎంపిక కాబడ్డారన్నారు. ఎంపిక కాబడ్డ వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామకపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి జే డి ఎం సరితా రెడ్డి, వివిధ ప్రైవేట్ సంస్థల హెచ్ ఆర్ లు, సీడాప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక చేయూత



విశాలాంధ్ర– వాకాడు: పేద విద్యార్థికి ఆర్థిక చేయూత. మండల పరిధిలోని బాలిరెడ్డి పాళెం గ్రామంలోని శ్రీ పట్టాభి రామాలయంలో శ్రీ సీతారా మ ధార్మిక సేవాసంస్థ ఆధ్వ ర్యంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన పేద విద్యార్థి ధరణికోట మహేష్ అనే విద్యార్థికి నాగలాపురం గిరిదర్ రెడ్డి,మహేశ్వరమ్మ దంపతులు,ఉప్పల సాంబశివరావు ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిం చారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు,దువ్వూరు అనసూయమ్మ, మల్లాపు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిష్కరించడమే లక్ష్యం

విశాలాంధ్ర– గూడూరు : ఇది మంచి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, ప్రజల ముంగిటకు ప్రజావేదిక నిర్వహించి ముఖ్యమంత్రి ఇచ్చిన స్ఫూర్తి, ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమై వారికి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు వివరించి, చేయబోతున్న కార్యక్రమాలు వివరించి,వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం ఏరూరు నందు ఇది మంచి ప్రభుత్వం అనే బృహత్తర కార్యక్రమం ప్రజావేదికను స్థానిక ఎమ్మెల్యే, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఏరూరు సర్పంచ్ కామాక్షితో కలిసి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు.పలువురు ప్రజలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చాలా మంచి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి వారికి చీర పసుపు కుంకుమలు అందచేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ గూడూరు వాణి, జిల్లా వ్యవసా య శాఖ అధికారి ప్రసాద రావు, ఏపీఎంఐపి పిడి సతీష్, తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సూరావారిపల్లి పంచాయతీలో 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం'

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం సూరావారిపల్లి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి రంగినేని చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నేతలు 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి చెబుతూ, సంక్షేమ పథకాల గురించి పంచాయతి ప్రజలకు తెలియజేశారు. 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వి.ప్రసాద్ నాయుడు, వి.రామచంద్రయ్య, వి.సుబ్రమణ్యం నాయుడు, వి. వెంకట సుబ్బయ్య నాయుడు, తెలుగు యువత మండల ప్రధానకార్యదర్శి వీరిశెట్టి.సుబ్బు రాయల్, గోపాల్, సుబ్రమణ్యం, మారయ్య, వెంకటయ్య, సచివాలయం సిబ్బంది గణేష్, తెలుగుదేశం

రూ.2.40లక్షల బంగారు, వెండి ఆభరణాలు చోరీ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల హరహరబావి వద్ద వి.నరసింహమూర్తి ఇంట్లో రూ.2,40,500 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయినట్లు రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ చోరీ సోమవారం జరిగిందని ఆయన తెలిపారు. చోరీ ఆభరణాల్లో 134 గ్రాముల బంగారం, 1,050 గ్రాముల వెండి ఉందన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ముక్కంటి ప్రసాదాలూ కల్తీ అయ్యాయా...?

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి : కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ప్రసాదాలు కల్తీ నెయ్యితో తయారు చేశారనే నివేదిక బయటకు రావడంతో రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల ప్రసాదాలపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకా ళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రసాదాల నాణ్యత కూడా ప్రశ్నార్థక ంగా మారింది. రెండు కంపెనీలకు చెందిన నెయ్యిని కాంట్రాక్టర్ ఎంతోకాలంగా సరఫరా చేస్తున్నారు. అయితే లడ్డు తయారీ కేంద్రానికి వెళ్లినా.. తినినా నెయ్యి వాసన మాత్రం రావడం లేదు. దీనిపై భక్తులు ఎప్పటి నుంచో పెదవి విరుస్తున్నారు. అటు నాయ కులు.. ఇటు అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ, ఆయన సతీమణి రిషితారెడ్డి ఆలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సరుకులు, అన్నదానం, ప్రసాదాల తయారీ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు ఏవీ లేవని ఖరా ఖండిగా చెప్పారు. వెంటనే నాణ్యతలో మార్పులు తెస్తామని ప్రకటించారు. అయితే ఇప్పటివరకు అవి అమలు కాలేదు. ఎప్పటినుంచో సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లే ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఆలయానికి సరుకులు వచ్చిన సంద ర్భంగా వాటిని పరిశీలించాల్సిన బృందం ఆలయంలో లేదు. పరీక్ష కేంద్రా లు అసలే లేవు. బియ్యం, ఉప్పు, పప్పులు, శనగపిండి, చక్కెర, నెయ్యి, కొబ్బరికాయలు ఏవైనా వాటిని పరిశీలించిన తర్వాతే గోదాముకు చేర్చాలి. అయితే అటువంటి తతంగం ఏదీ లేదు. విజిలెన్స్ విభాగం కూడా లేదు. కాంట్రాక్టర్ ఎటువంటి వస్తువు సరఫరా చేస్తున్నా అడిగే నాథుడు కూడా లేడు. ఆలయానికి వచ్చిన సరుకులు ఏవీ తిరిగి వెళ్లిన సందర్భాలు కూడా లేవు. అంటే కాంట్రాక్టర్లు ఏది సరఫరా చేసినా అధికారులు, సిబ్బంది అన్నిటికీ తలూపి బిల్లులను మంజూరు చేస్తున్నారు. గత ప్రభుత్వం.. నాయకులు.. అధికారులు కూడా ప్రశ్నించిన పాపాన పోలేదు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి. తిరుమలకు సరఫరా అయ్యే నెయ్యిలో అవు, పంది, చేపల అవశేషాలు ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. శ్రీకాళహస్తి దేవస్థానంకు సరఫరా అయ్యే నెయ్యిలో ఎటువంటి అవశేషాలున్నాయో బయట పడాలంటే నిష్పాక్షిక విచారణ జరగాల్సి న అవసరం ఎంతైనా ఉంది. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా నాయకులు, అధికారులు వ్యవహరించాలి. కేవలం కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతలేని ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయకుండా చూడాల్సిన బాధ్యత ఉందని మరిచి పోకూడదు.

మహిళ దారుణ హత్య

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులోని శెట్టి గారి బీడు ప్రాంతంలో మహిళ దారుణ హత్యకు గురైన సం ఘటన చోటుచేసుకుంది. గ్రామీ ణ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు వివాహేతర సంబంధం కారణంగా పచ్చి కాల ఆనందమ్మ (42)అనే మహిళను అల్లుడు అయిన పాలెపు రమేష్ అత్యంత దారు ణంగా కర్రతో కొట్టి హత్య చేశాడు అన్నారు. వివాహిత అయిన ఆనందమ్మ వరుసకు అల్లుడు అయిన రమేష్ తో గత కొంతకాల ంగా సహజీవనం చేస్తుంద న్నారు.నిందితుడు రమేష్ తన కుటుంబాన్ని వదిలి మృతురాలి తో కలిసి వంట మాస్టర్ గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నార న్నారు. ఇటీవల ఇద్దరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకోవడంతో తరచూ గొడవలు జరుగు తుండేవి అని ఈ క్రమంలో తెల్లవారు జామున ఇంట్లో నిద్రిస్తున్న ఆనంద మ్మను తలపై కర్రతో గట్టిగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందన్నారు.స్థానికుల సమాచారం తో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.మృత దేహాన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు .అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహారాజశ్రీ గౌరవ 11వ అదనపు జడ్జి కోర్టు: శ్రీకాళహస్తి

I.A.No: 52/2023
A.S.No: /2024
Between:
Damma Kanthamma .... Petitioner
VS
1. Punguru Achaiah
2.Punguru Ramanaiah ....Respondents
I.A. Notice to Respondents No.1, 2

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా పై దావానందు పిటిషనర్, రెస్పాండెంట్స్ అయిన మీయిరువురి మీద సదరు కోర్టు నందు అప్పీల్ దావాను దాఖలుచేసి నారు. ఇందులో I.A No: 52/2023 పిటిషన్ను దాఖలు చేసియు న్నారు సదరు పిటిషన్ పై కోర్టు నందు 26-09-2024న 10-30 గం॥ లకు వాయిదా వున్నది. కావున ఆది నమున మీరు గానీ మీ వకీలు ద్వారా గానీ హాజ రుఅయ్యి మీ ఆక్షేపణలను తెలి యజేసు కొనవలయును అట్లు హాజరు కానియె డల మీ పరోక్షమున తీర్మానించబ డును.
పి.వెంకటాచలపతి, బి.ఎ., ఎల్.ఎల్.బి., న్యాయవాది, శ్రీకాళహస్తి

అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించాలని పలువురు రైతు సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. బలరామ జయంతి సందర్భంగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని శుక బ్రహ్మాశ్రమ ఆవరణలో జిల్లా స్థాయి మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రాయితీతో ఇవ్వాలన్నారు. రైతులు పండించే ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు. రైతులకు అన్ని జాతీయ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలన్నారు. ఫార్మర్ క్రెడిట్ కార్డ్ అనే విధానాన్ని తెచ్చి రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు. ప్రతి నియోజకవర్గంలో గిడ్డంగులు ఏర్పాటు చేసి... వారి ఉత్పత్తులను నిల్వ చేసుకునే విధంగా చేయాలన్నారు. శీతల గిడ్డంగులు ఏర్పాటుచేసి కూరగాయలను కూడా ఎక్కువ రోజులు నిల్వ చేసుకొని రైతులకు గిట్టుబాటు జరుగునప్పుడు మాత్రమే వాటిని అమ్ముకునే విధంగా చేయాలన్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించే విధంగా పథకాలు అమలు చేయాలన్నారు. అనంతరం తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈండ్ల శశి కిరణ్, కార్యదర్శిగా పాదార్తి జయచంద్ర, ఉపాధ్యక్షులుగా మిదత ప్రకాష్, శ్రీనివాసులు నాయుడు, కేతినేని వెంగళ్ రావు, సంయుక్త కార్యదర్శులుగా ఏ.శ్రీనివాసులు నాయుడు,ఎల్. సి. కృష్ణయ్య ప్రకృతి వ్యవసాయ రైతులుగా.జలగం శ్యామ సుందర్, .సత్యనారాయణ, గిరి, శేషాద్రి, చంద్ర శేఖర్ నాయుడు,.సుబ్రహ్మణ్యంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, శ్రీకాళహస్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టరు డాక్టర్ గుమ్మడిపూడి దశరథాచారి, తొట్టంబేడు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో జయచంద్ర, ఆర్గానిక్ రైతు శ్యామ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన శరణానంద స్వామి మహరాజ్, జలగం కుమారస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర - పుంగనూరు: టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఇది మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని నానబాల వీధి చెంగా రెడ్డి వీధి తాజ్ మహల్ వీధిలో నిర్వహించడం జరిగింది ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ 100 రోజుల పాలన పై ప్రజా అభిప్రాయాన్ని సేకరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు 100 రోజుల పాలన తెలపగా ఎంతో సంతోషంగా ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారు అన్నారు రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలు అమలు చేసి ప్రజా మద్దతు పొందుతామన్నారు సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజా జీవన విధానం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈకార్యక్రమంలోటిడిపినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగోవ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

టిడిపి యువ నాయకులు దినేష్!

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తికావడంతో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దినేష్ పార్టీ కార్యకర్తలతో కలిసి మంగళ వారం నాలుగో వార్డులో పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ వందరోజుల పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకొన్నారు.

స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీపై సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీని ఆచరణాత్మకంగా ఉండేలా మండల, జిల్లా, రాష్ట్ర విజన్ డాక్యుమెంట్ తయారీకి మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా విజన్ డాక్యుమెంట్ పక్కాగా తయారు చేయాలని, అలాగే ప్రభుత్వానికి ప్రజల ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా చాలా అవసరం అని జిల్లా, మండల, మునిసిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అన్ని డివిజన్ల, మునిసిపల్, మండల, గ్రామ వార్డు సచివాలయాల అధికారులతో జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీపై సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన గోడ పత్రికలను అన్ని ముఖ్య కూడళ్ల లోనూ, బ్యాంకులు, సచివాలయాలు, మండల, డివిజన్, పంచాయితీ కార్యాలయాలు వద్ద ప్రదర్శించాలని అన్నారు. గ్రామ స్థాయిలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీలో భాగంగా వార్షిక, 5 సం.ల విజన్ డాక్యుమెంట్ తయారీ ప్రజల భాగస్వామ్యంతో తయారు చేయాలని తెలిపారు.స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంట్ తయారీ పై ప్రభుత్వానికి సూచనలు/అభిప్రాయాలను అందజేసి.. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ స్మార్ట్ ఫోన్ నుండి.. http://swarnandhra.ap.gov.in/Suggestions.లింక్ తో వచ్చే కోడ్ ద్వారా పాల్గొని ముఖ్యమంత్రి ఫోటోతో పాటు సంతకంతో కూడిన సర్టిఫికేట్ ను స్వీకరించండి. కోడ్ని స్కాన్ చేసే విధానం. పేరు నమోదు చేయండి. మొబైల్ నంబర్ను నమోదు చేయండి 3. జిల్లాను నమోదు చేయండి 4. వయస్సును నమోదు చేయండి 5. లింగాన్ని నమోదు చేయండి 6. వృత్తిని నమోదు చేయండి. ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేయండి ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సుశీలాదేవి, సిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ప్రసాదం

అపవిత్రం చేసిన వారిపై కఠినచర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రపంచంలోనే అతి పవిత్రమైన ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు లో కలిపే నెయ్యి కలుషితమైనదని దీనివలన స్వామివారు అపవిత్రమైనరని పట్టణంలోని హిందూ జాగరణ సమితి సభ్యులు మంగళవారం రోజున పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూల మాలలు వేసి అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా హిందూ జాగరణ సమితి సభ్యులు త్రిమూర్తి రెడ్డి మాట్లాడుతూ యావత్ ప్రపంచంలో ఉన్న హిందువులంతా ఎంతో పవిత్రంగా స్వామివారిని పూజించుకునే శ్రీవారి లడ్డూలో ఇలాంటి కలుషిత సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు ప్రసాదంలో జంతువుల కొవ్వు చేప నూనె వాడి కలుషితానికి తెరలేపి ఇటువంటి ఘాతుకానికి పాల్పడిన వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుని శిక్షింపబడాలని కోరుతున్నామన్నారు ప్రస్తుత ప్రభుత్వం స్వామివారికి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాజకీయ జోక్యం తగ్గించడం వలన ఇలాంటి పనులు జరగకుండా ఉంటాయని మా అభిప్రాయాన్ని ప్రభుత్వం ఏకీభవించాలని కోరుతు న్నామన్నారు ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

యూడీయస్ పూర్తి చేయండి మహప్రభో..!

అసంపూర్తి పనులతో అవస్థలు - కోసేపేట సర్పంచ్ పిపాసీ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తుడా నిధులతో పంచా యతీలో ఏర్పాటు చేస్తున్న యూడీయస్ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడం వల్ల గ్రామస్తులు నరకం అనుభవిస్తున్నారని, నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని తిరుపతి రూరల్ మండలం కూపుచంద్రపేట సర్పంచ్ పిపాసీ కోరారు.ఆ మేరకు ఎంపీడీఓ కార్యాల యంలో ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులు హరికృష్ణ, జనార్దన్, చలపతితో కలిసి తిరుపతి రూరల్ ఎంపీడీఓ రమేష్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా పిపాసీ మాట్లాడుతూ గ్రామంలో రూ.20 లక్షల తుడా నిధులతో గ్రామంలో అండర్ డ్రైనేజీ సిస్టమ్(యూడీయస్) పనులు ప్రారంభించినట్లు తెలిపారు.దీనికోసం గ్రామంలోని ప్రతి వీధిలో యూడీయస్ కోసం వీధుల్లో పెద్ద పెద్ద గోతులు తీసినట్లు చెప్పారు.గత ఐదు నెలలుగా ఈ గోతుల వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసంపూర్తిగా ఉన్న యూడీయస్ పనులకు నిధులు మంజూరు చేసి గోతుల నుంచి విముక్తి ప్రసాదించాలని వేడుకున్నారు.

అనుమతి లేని గోడౌన్‌లో టపాసుల స్వాధీనం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం కందూరు గ్రామంలో ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా దీపావళి కి టపాసులను అమ్మడం కోసం గౌడన్ లో నిల్వ ఉన్నట్లు సమాచారం తో సోమల ఎస్. ఐ. శివశంకర్ దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన వెంకట్రామయ్య శెట్టి టపాసులను ఆక్రమంగా ఉంచిన గౌడేన్ తనిఖీ చేయగా సుమారు 2 లక్షల రూ. ల విలువ గల టపాసులు బయటపడ్డాయి. అనంతరం టపాసుల ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఆయనమాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భగా మండలంలో ని వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు మేరకు వ్యాపా రం చేయుటకు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అలా కాకుండా ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా వ్యాపారాలు నిర్వహించిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఎస్. ఐ. శివశంకర్ తెలిపారు.

స్విమ్స్ సైకియాట్రి విభాగంలో

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11.00 గం.లకు స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ లోని సైకియాట్రీ విభాగం నందు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వర్చువల్ పద్ధతిలో 'యువత కోసం పొగాకు రహిత ప్రచారం 2.0'ను ప్రారంభించడం జరిగిందని మెడికల్ సూపరింటెండెంట్ రామ్ తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని సైకియాట్రి విభాగాధిపతి గణేష్ కుమార్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఉషా కళావతి, సైకియాట్రి సీనియర్ రెసిడెంట్ దుర్గాంజలి, అసిస్టెంట్ డైరెక్టర్ శశికళ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి మరియు జూనియర్ డాక్టర్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని వర్చు వల్ పద్ధతిలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైకియాట్రి విభాగాధిపతి గణేష్ కుమార్ మాట్లాడుతూ... పొగాకు వల్ల కలిగే దుష్ప్రభా వాల గురించి ప్రజలకు అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ రోజు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తో వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన యువత కోసం పొగాకు రహిత ప్రచా రంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే పొగా కు వాడకం వల్ల కలిగే ప్రభావాలు, పొగాకు వాడకానికి బానిసైన చాలా మంది పేషెంట్లు నిత్యం మా దగ్గరకు వస్తుంటారు. పొగాకు ఎక్కువగా యువతలో కనిపిస్తుంది. ముఖ్యంగా యంగ్ ఏజ్ లో స్టార్ట్ అవుతుంది. దీన్ని ముందుగానే అరికట్టడం చాలా ముఖ్యం. పొగాకు తాగేవారిలో ఎక్కువ శాతం ఆందోళన, యాంగ్జైటీ, డిప్రెషన్ మరియు ఆల్కహాల్ అడిక్షన్ ఎక్కువగా వుంటాయి. దానికి తగిన వైద్యం స్విమ్స్ మెడిసిన్ మరియు కౌన్సిలింగ్ రూపంలో వుంది. దానికి తగిన వైద్యం తీసుకోకపోతే, శారీరకంగా, మానసికంగా, సోషల్‌గా ఇబ్బంది పడే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు.శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషాకళావత్ మాట్లాడుతూ... పొగత్రాగడం, పొగత్రాగే వారికి ఆరోగ్య హాని కలిగించడమే కాకుండా పొగను పీలుస్తూ ఉన్న పక్కవారి ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుందని, పొగాకు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా పర్యావరణం పై కూడా అనేక విధాలుగా చెడు ప్రభావం చూపుతుందని తెలియజేశారు. అదే విధంగా విద్యార్థులు పొగాకు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం వలన కొంత మేరకు వారిని చైతన్యం చేయొచ్చునని తెలిపారు.

కుష్టువ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- ఓజిలి: కుష్టు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళ వారం ఓజిలి ప్రాథమిక పాఠశాలలో ఓజిలి ప్రభుత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని మచ్చలు, పొడలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు, బొడిపెలు, నొప్పిలేని పుండ్లు, చెవి తమ్మెలు మందంగా మారి ఉండడం మొదలగు లక్షణాలు కనిపిస్తే కుష్టువ్యాధిగా అనుమానించి దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కు చూపించాలని కిరణ్ కుమార్ తెలియజేశారు. దోమల వృద్ధి చెందకుండా శుక్రవారం డ్రై డే కార్యక్రమం చేపట్టాలన్నారు. దోమల కాటు నుండి కాపాడుకునేందుకు దోమతెరలను, పచ్చివేపాకు తదితరవి వాడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ రాజేంద్రప్రసాద్, సిహెచ్ఓ సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యా యురాలు మంజుల, భాస్కర్ సూపర్వైజర్ సరస్వతి, సాయి చందన, టీచర్లు ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు : పలు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి130 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూర్ డిఎస్పీ సాయినాథ్ తెలిపారు. తమిళనాడు రాష్ట్రం గుడియాత్తంకు చెందిన మహమ్మద్ బిలాల్ కర్ణాటక తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాళాలు వేసిన ఇండ్లనే లక్ష్యంగా చోరీలు చేసేవాడని డిఎస్పీ తెలిపారు. ఇటీవల చిత్తూరు నగరంలో పలు ఇళ్లల్లో చోరీలు జరిగిన నేపథ్యంలో నిఘా వేసి మంగళవారం కాట్పాడి వద్ద నిందితున్ని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అతని వద్దనుంచి 130 గ్రాముల బంగారునగలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.

ఏర్పేడు ట్రాన్స్‌కో ఏఈగా శివశంకర్

విశాలాంధ్ర- ఏర్పేడు: ఏర్పేడు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈగా ఎన్ శివశంకర్ పుత్తూరు నుంచి బదిలీపై ఏర్పేడుకు బదిలీ అయ్యారు. ఎస్ఈ సురేంద్ర నాయుడు ఆపరేషన్స్ సర్కిల్ తిరుపతి ఆదేశాలు జారీ చేశారు. ఏర్పేడ లో పనిచేస్తున్న వాసుదేవయ్య బదిలీపై వెళ్లారు. గతంలో కూడా ఏఈగా శివ శంకర్ ఏర్పేడులో పని చేశారు

ఘనంగా పర్చూరు వివేక్ గౌడ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో12 వార్డ్ 76వ బూతు ఇంచార్జ్ "పర్చూరు వివేక్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పర్చూరు వివేక్ గౌడ్‌ను శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" ఆశీస్సులు తీసుకున్నారు. ఈ జన్మదిన వేడుకలలో టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని భాషా, పట్టణ తెలుగు యువత నాయకులు కోరా రాకేష్, రాజేష్, కాసరం శీను తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష కి సంఘీభావంగా శ్రీకాళహస్తి ఇంఛార్జి వినుత కోటా దీక్ష చేప ట్టారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ టిటిడి ప్రసాదం లడ్డు కల్తీ విషయంపై నిర్వహిస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష కి మద్దతుగా సంఘీభావం తెలుపుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా మంగళవారం శ్రీకాళహస్తి మండలం, తొండమనాడు గ్రామంలో టిటిడి అనుబంధ ఆలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు నాయకులు, వీర మహిళలతో కలిసి దీక్ష చేసి పవన్ కళ్యాణ్ కి సంఘీభావం తెలిపారు. ఆలయంలో గోవిందా నామాలు స్మరిస్తూ స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో "ఏడుకొండల వాడా మమ్మల్ని క్షమించయ్యా" అని స్వామి వారికి ప్రాయశ్చిత్తం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-గుడిపాల : ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన రోజునే తొలి సంతకంతో మొదలు పెట్టి వాటిని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. మంగళవారం సాయంత్రం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నియోజకవర్గంలోని గుడిపాల మండలం బొమ్మసముద్రం పంచాయతీలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రగతికి నిదర్శనంగా నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు ఇబ్బందికరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టన్ రద్దు చేశారన్నారు. 16 వేల పైచిలుకు పోస్టులతో డీఎస్సీని ప్రకటించారన్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారన్నారు. అమరావతిని రాజధానిని చేసి దేశానికే తలమానికం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా అధ్యక్షులు శ్రీ సిఆర్ రాజన్, మండల అధ్యక్షుడు చలి చీమల సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉమ్మడి పార్టీల నాయకులు, మండల ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వానికి మంచి రోజులు

విశాలాంధ్ర- కార్వేటి నగరం : రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వంకు వంద రోజుల్లో మంచి జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు ప్రకాష్, దయనిది అన్నారు. బంగారం ఆళ్లతుర్ల 100 రోజుల పూర్తి అయిన సందర్భంగా కరపత్రులను ఇంటింటికీ అతికించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కల్పన, గ్రామస్తులు కృష్ణమనాయుడు తగిజాలు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర - సోమల : వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా మంగళవారం నాడు కందూరు గ్రామానికి సంబంధించిన పగడాల వారిపల్లి మరియు మిట్టపల్లి సంభందించిన కమ్మపల్లి గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య, మార్కెటింగ్, ప్రకృతి వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైతులు అధికారులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- చౌడేపల్లి : చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ను ఆకస్మి కంగా జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు సలహాలు సూచనలు ఇచ్చి వంటను నాణ్యతగా చేయాలని సూచించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరికీ తగిన సలహాలను సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి తిరుమలమ్మ ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ఉపాధ్యాయులు మండల సిఆర్పి లందరూ పాల్గొన్నారు.

నేడు సోమల లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర - సోమల : రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమల మండలం పరిధి లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ను సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేశారని మండల అభివృద్ధి అధికారి నారాయణ విలేకరులకు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశంకు తమ నివేదికలను తయారు చేసుకొని హాజరుకావాలని మండల అభివృద్ధి అధికారి నారాయణ తెలిపారు అలాగే మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు

మాంబేడు లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు పంచాయతీ లో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వనిత చెప్పారు.మంగళవారం పంటల సాగుని పరిశీలించి సస్యరక్షణ పద్ధతులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చలంపాళ్యం సుకుమార్, ఎంపీటీసీ సభ్యులు జి. గుణశేఖర్, మోహన్ యాదవ్,పి. కేశ వులు,వ్యవసాయ విస్తరణ అధికారి సురేఖ, హార్టికల్చర్ మరియు వెటర్నరీ సహకారసంగం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వీరాధి మల్లన్న మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర- పలమనేరు : పట్టణం లోని బజారువీధికి చెందిన వీరాధి మల్లికార్జునప్పఏ వీరాధి మల్లన్న మృతికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డితో పాటు పట్టణ టీడీపీ నాయకులు సంతాపాన్ని తెలియజేసారు. ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎ యం సి చైర్మన్ రామచంద్ర నాయుడు, టిడిపి నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్,మాబాష, ఆటో జగా, మౌలా ఉన్నారు.

రత్న బయోటెక్ ఆధ్వర్యంలో విరాళం

విశాలాంధ్ర- పలమనేరు : రత్న బయో టెక్ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలు చెక్కును సీఎంఆర్ఎఫ్ కు విరాళంగా కంపెనీ ప్రతినిధులు అందించారు. ఆ మేరకు పలమనేరు ఎమ్మెల్యే అమర నాథ రెడ్డి ని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి చెక్కును రత్న బయోటెక్ జనరల్ మేనేజర్ శివకుమార్ మరియు హనీ ప్లాంట్ మేనేజర్ శంకర్ రెడ్డిలు అందజేశారు. వరద బాధితుల సహాయార్థం ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ను కోరారు. దాతృత్వంతో విరాళం అందించిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ సిబ్బంది ఉన్నారు.

గంజాయి ముఠాకు చెందిన యువకులు అరెస్ట్

రెండు స్కూటర్లు, రెండు సెల్ ఫోన్లు ,9000 నగదు స్వాధీనం

విశాలాంధ్ర- ఏర్పేడు: ఏర్పేడులో సోమవారం రాత్రి గంజాయి ముఠాకి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఏర్పేడు సిఐ జయచంద్ర తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులను ఏర్పేడు సిఐ జయచంద్ర తన సిబ్బందితో సోమవారం రాత్రి ఏర్పేడు వెంకటగిరి క్రాస్‌లో పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లు, 9వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నింది తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముద్దాయిలు ను పట్టుకున్న గంజాయిని చూపు తూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేణిగుంట ఇన్చార్జి డిఎస్పి నరసింహామూర్తి మాట్లాడుతూ మారక మద్యం నిర్మూలనలో భాగంగా ఎస్పీ ఆదేశాలతో గత వారం రోజులుగా గంజాయి పై దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏర్పేడులో విక్రయించినట్లు ముద్దాయిల నుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆమేరకు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ గంజాయి ముఠా వెనుక ఎవరెవరి హస్తముందో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అనంతరం వెల్లడిస్తామని డిఎస్పీ చెప్పారు.

నేడు ముక్కంటి ఆలయంలో శాంతి హోమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి జన్మ నక్షత్రం ఆరుద్రను పురస్కరించుకుని బుధవారం ఉదయం 9గంటలకు ఆలయ ప్రాంగణంలోని 16కాళ్ల మండపం వద్ద శాంతి హోమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. స్వామి వారి జన్మ నక్షత్రం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ పూజల్లో పాల్గొని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ ఆజాద్ కోరారు.

వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం విజయం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తిచేసుకున్నవేళ మండలంలో మంగళవారం గ్రామా లలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్ర మం ఉత్సాహంగా సాగుతోంది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులలో ప్రజాసేవలు అందించడంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటున్నారు. కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. 100 రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలపై వివరిస్తున్నారు. ఈ ఐదేళ్లలో మనము ఎంతో అభివృద్ధి సాధిస్తామని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ. సచివాలయం పోలీస్ కాంచన, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివి

-ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-గంగవరం : మండలంలోని కీలపట్ల పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని నలసానపల్లి, కురప్పల్లి, మాదిగపల్లి, జరవారిపల్లి, కీలపట్ల లలో ఆయన పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గ్రామస్థులని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జరావారి పల్లెలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేపట్టారు. తదనంతరం స్థానిక కోనేటిరాయ స్వామి దర్శించుకుని పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 100 రోజులలో చేపట్టిన కార్యక్రమాలు ప్రగతిపై ఆయన వివరించారు. మరోవైపు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్రెడ్డితోపాటు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయండి

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు చక్కటి ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. తిరుమలలో దేవాదాయ శాఖ మంత్రి బస చేసిన అతిథి గృహంలో ఆయన శ్రీవారి బ్రహ్మోత్సవాలపై టిటిడి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈవో జె. శ్యామల రావు బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్ల గురించి మంత్రివర్యులకు వివరించారు. ఇందులో భద్రత విషయంలో తిరుమలలో చేపట్టిన భద్రత ఏర్పాట్లు, ముఖ్యంగా గరుడ సేవకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఉదయం 8 నుండి రాత్రి 11 గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్, వసతి, కళ్యాణ కట్ట, వైద్య, ఆరోగ్య, రవాణా, హిందూ ధర్మ ప్రచార పరిషత్ తదితర విభాగాలు చేపట్టిన కార్యక్రమాలను మంత్రి వివరించారు. అదేవిధంగా గరుడ సేవనాడు చేపట్టబోయే ఏర్పాట్లను కూడా వివరించారు. అనంతరం మంత్రి వర్యులకు ఈవో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సమావేశ అనంతరం మంత్రివర్యులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి: సిఐ

విశాలాంధ్ర - తడ : ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లు ధరించాలని సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ తెలిపారు మంగళవారం మండల పరిధిలోని అపాచీ క్రాస్ రోడ్ వద్ద మోటార్ సైకిల్ నడిపే వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు అవగాహన కల్పిస్తూ పరిశ్రమలకు వచ్చి వెళ్లే కార్మికులు తప్పనిసరిగా ముఖకవచాలు ధరించి వాహనాలు నడపాలని ముఖకవచాలు ధరించడం వల్ల ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు కొద్దిపాటి గాయాలతో ప్రాణా పాయం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు . మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. ఈయనతో పాటు తడ ఎస్సై కొండప నాయుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగ్ యూనిట్ ను సందర్శించిన బిజెపి నేత

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : వరదయ్యపాలెం శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం సమీపంలో, బీసీ కాలనీ మొదటి వీధిలో జ్యూట్ బ్యాగ్స్ తయారీని ప్రారంభించారు. చేతి వృత్తులను ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సహించడం చూసి జ్యూట్ బ్యాగ్స్ తయారీపై ఆసక్తి కలిగినదని తయారీదారు కే నిరోషా తెలిపారు. ఈ జ్యూట్ బ్యాగ్స్ ఉపయోగించడం ద్వారా పాలిథిన్ కవర్స్ ఉపయోగం తగ్గించవచ్చని,తద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడిన వారు అవుతామని,మాకు కూడా ఉపాధి దొరకుతుందని ఆమె అన్నారు. కోరిన సైజులలో బ్యాగ్లు తయారు చేసి ఇవ్వబడునని,శుభ కార్యాల సందర్భంలో ఈ జ్యూట్ బ్యాగ్ లను అనేకమంది ఉపయోగిస్తున్నారని,బ్యాగ్ లు కావలసిన వారు 9959493579 నెంబర్ నందు కే నరేశ్ ను సంప్రదించవచ్చని అన్నారు. బిజెపి నేత గుత్తి త్యాగరాజు మంగళవారం నాడు జ్యూట్ బ్యాగ్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించి,వరదయ్యపాలెంలో ఈ ఉత్పత్తిని తయారుచేయడం హర్షించదగ్గ విషయం అని అభినందించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ముద్ర, విశ్వకర్మ,సూర్య ఘర్ యోజన తదితర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇలాంటి చిన్న కుటీర పరిశ్రమలను,ప్రజలు ప్రోత్సహించి,వారి ఉత్పత్తులను కొనుగోలు చేసి,అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది,వివిధ రంగాలలో తమకున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుత్తి త్యాగరాజు సూచించారు.

ప్రజల ముంగిటకు ప్రభుత్వం : కలెక్టర్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, ప్రజల ముంగిటకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి ముఖ్యమంత్రి ఇచ్చిన స్ఫూర్తి, ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమై వారికి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు వివరించి, చేయబోతున్న కార్యక్రమాలు వివరించి,వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, మాజీ ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోట పోలూరు గ్రామం నందు ఇది మంచి ప్రభుత్వం అనే బృహత్తర కార్యక్రమం ప్రజావేదికను స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, కోట పోలూరు సర్పంచ్ తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తనను కలిసినప్పుడు నియోజక వర్గ సమస్యలు తన దృష్టికి తెచ్చేవారు అని, పులికాట్ సమీపంలో రోడ్డు అభివృద్ధి, ఇరకం దీవి సమస్యలు, కోరిడి పేరినాడు రోడ్డు అడిగారని వాటిపై చర్యలు తీసుకుంటామని, అలాగే ఫ్లెమింగో ఫెస్టివల్ జరిపేందుకు చర్యలు తీసుకుంటామని, శ్రీసిటీ వారి సహకారం కూడా కోరామని తెలిపారు. మన నూతన ప్రభుత్వ ఏర్పాటు అయిన తర్వాత మన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్రమంతటా ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. మన ముఖ్యమంత్రి ఇప్పుడు మండల, నియోజక వర్గ, జిల్లా విజన్ డాక్యుమెంట్ 2047 తయారీలో ప్రజల భాగస్వామ్యంతో ఆచరణాత్మకంగా ఉండేలా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి పోయినా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాము ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తూ వంద రోజుల పాలనలో పలు హామీలు నెరవేర్చారు అని, మరిన్ని హామీలు రానున్న రోజుల్లో అమలు చేసే గొప్ప ఆదర్శ వంతమైన ముఖ్యమంత్రి అని కొనియాడారు. అనంతరం ప్రజల నుండి ప్రజా వేదికలో కలెక్టర్, ఎమ్మెల్యే అర్జీలు తీసుకున్నారు. కార్యక్రమ అనంతరం కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డులు పంపిణీ చేశారు. ప్రజా వేదికలో ప్రజల నుండి అర్జీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరశ రత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని, తాసిల్దార్ నరసింహ రావు, ఎంపిడిఓ మంజులమ్మ తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

గృహావసరాలకు మట్టి తరలింపులో ఆంక్షలు లేవు: కలెక్టర్

విశాలాంధ్ర-చిల్లకూరు : యేరూరు ప్రజావేదిక లో మంగళవారం పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ప్రజలతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా లో ఎక్కడైనా ప్రజలు తమ ఇంటి అవసరాలకు మరియు రైతులు తమ పొలం పనుల నిమిత్తం మట్టి తరలింపులకు ఎలాంటి ఆంక్షలు లేవని ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో ప్రజలకు, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడటమే అధికారులు పనిచేస్తారని తెలిపారు. సబ్-కలెక్టర్ మరియు తహశీల్దార్ తదితర సంబంధించిన అధికారులకు ఈ మేరకు ఆదేశాలను ప్రజావేదిక లో జారీ చేసారు. ఎలాంటి ఇబ్బందులు ఉంటే తన దృష్టి కి రెవిన్యూ అధికారులకు , స్థానిక సిబ్బంది కి తెలియచేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

రేపు గూడూరులో జాబ్ మేళా

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఐటీఐ కలశాల నందు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి లోకనాధం పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా లో బహుళ జాతి కంపెనీ లైన శ్రీ సిటీ కి చెందిన డైకిన్ ఎయిర్ కండిషనర్ కంపెనీ, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, అల్ట్రా మెరైన్ పిగ్మెంట్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ , తదితర కంపెనీలు పాల్గొంటాయి అన్నారు. పదవ తరగతి, ఇంటర్ మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్, డిగ్రీ పాసై ఉండాలన్నారు. ఇంటర్యూ కి హాజరై యువతీ యువకులు http:// skill universe .apssdc.in నందు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8639835953 మొబైల్ నంబర్‌ను సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కలశాల ప్రిన్సిపాల్ నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీతోనే మైనార్టీల జీవితాల్లో వెలుగులు: షాకీర్ అలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే ముస్లిం మైనార్టీ జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ షాకీర్ అలీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే మైనారిటీ సంక్షేమ పథకాలను పునః ప్రారంభించి నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ నిర్మాణంతో పాటు నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి స్మారక సోపానాలు అన్నారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజాన్ లకు రూ.5వేలు గౌరవ వేతనం వక్ఫ్ భూముల అభివృద్ధి, మసీదు నిర్వహణ, హజ్ యాత్రికుల కోసం రూ.లక్ష ఆర్థిక సహాయం చేయడం మైనారిటీలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్న సీఎం సంకల్పం నిజంగా అభినందనీయమని షాకీర్ అలీ పేర్కొన్నారు. మైనార్టీలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. మతపరమైన కార్యక్రమాలను గౌరవించాలని అనవసర జోక్యాలను నివారించాలని ప్రభుత్వ శాఖలకు సీఎం సూచించినందుకు కృతజ్ఞులం అన్నారు. ఈ చర్యలు మైనారిటీ వర్గాల అవసరాలు, ఆకాంక్షలపై లోతైన అవగాహనను ప్రతిబింబిస్తాయన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతాం : టీడీపీ

విశాలాంధ్ర - రామకుప్పం : పేదరిక నిర్మూలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన సాగిస్తుందని, అభివృద్ధికి ప్రజలు సహకరిస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ముద్దన పల్లి సర్పంచి సికిందర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని ముద్దనపల్లి, పీఎంకే తాండా, మణీంద్రం, బళ్ళ, తదితర గ్రామపంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు ఐదు రూపాయలకే నాణ్య మైన భోజనం అందిస్తున్నామని తెలిపారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందిస్తున్న ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహులు, చలపతి, కృష్ణ నాయక్, మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, గజేంద్ర, ఆదిల్ బాషా, మరియు ఎంపీడీవో ఈశ్వరన్, వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని మదర్ థెరిసా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విశ్రాంత హోమియోపతి డాక్టర్ మోహన్ కృష్ణ మాట్లాడు తూ విద్యార్థులు చిన్నతనం నుంచి సేవాభావం కలిగి ఉండాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూక్ష్మ వ్యవసాయంతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-గంగవరం: సూక్ష్మ వ్యవసాయంతో అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ ఏ డీ శివకుమార్ అన్నారు. మంగళవారం కీలపట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ప్రారంభించారు. పొలంబడి కార్యక్రమంలో ప్రతి రైతు పాల్గొని వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ గౌడు, ప్రతాప్ రెడ్డి, అధికారిని హేమలత రైతులు పాల్గొన్నారు.

కూటమిది ప్రజా సంక్షేమ ప్రభుత్వం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఎన్డీయే కూటమిది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికీ వంద రోజుల్లోనే సూపర్ సిక్స్ లో నాలుగు హామీలు అమలు చేశామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం పొయ్యిలో మంగళవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటకు అధికారులు, ప్రజా ప్రతినిధులు వెళ్లి 100రోజుల్లో అమలు చేసిన ప్రభుత్వ హామీలు, చేపట్టనున్న కార్యక్రమాలు వివరించడంతో పాటు ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పింఛన్లు పెంచారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే పలు హామీలు ముఖ్యమంత్రి నెరవేర్చారన్నారు. తొలి సంతకం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ పై సంతకం చేశారన్నారు. విజయవాడలో ఏర్పడిన వరదల సమయంలో ముఖ్యమంత్రి పది రోజుల పాటు కృషి చేసి బస్సులో ఉంటూ అధికారులను, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించారన్నారు. తెలుగుదేశం హయాంలో తొట్టంబేడు మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి కృషి చేస్తానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, జయచంద్రనాయుడు, గుద్దూరు మోహన్ కిషోర్ నాయుడు, జడ్పీటీసీ అర్చన, ఎంపీడీవో సురేష్ బాబు, తహసీల్దారు మధుసూదనరావు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు వరం

- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు

విశాలాంధ్ర-కార్వేటినగరం : పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఓవరం ని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు అన్నారు. మంగళవారం మండలంలోని సురేంద్ర నగరం, డిఎం పురం గ్రామాలలో ఎ.టి హేమాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ హేమ కుమార్,సర్పంచ్ పెరియస్వామి రెడ్డి, టిడిపి నాయకులు సోమశేఖర్ యాదవ్, శ్రీనివాసులు నాయుడు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కట్టుబడిన ప్రజా ప్రభుత్వం

ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకరరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం ప్రజల ముంగిటకు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు వెళ్లి 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన మేలును అమలు చేసిన హామీలు వివరిస్తున్నారని టీడీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకరరెడ్డి అన్నారు.మంగళవారం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమాన్ని స్థానిక టీడీపీ నాయకులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్ల కరుణాకరరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం ప్రారంభించి అండగా నిలుస్తున్నారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తుమ్మలగుంట గ్రామానికి (యూడీఎస్)అండర్ డ్రైనేజ్ పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.గతంలో మా గ్రామం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై పదేళ్లుగా పనిచేసిన వాళ్ళ వలన కానిది వంద రోజుల్లోనే తుమ్మలగుంట గ్రామానికి యూడీఎస్ కి శాశ్వత పరిష్కారం చేపట్టిన పులివర్తి నానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాధా రాయల్,చంగల్ రామానాయుడు, రేవంత్ రెడ్డి,బిరుదాల తులసి రామ్ రెడ్డి,బిరుదాల భాస్కర్ రెడ్డి, అయ్యప్ప,సుమన్,ముని,శీను, సుబ్రమణ్యం, శ్రీనివాసులు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులలో భగవంతుని దర్శిస్తూ సేవలందించండి

అదనపు ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ ఉద్యోగులందరూ భక్తులలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శిస్తూ వారికి అత్యంత అంకితభావంతో సేవలు అందించాలని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. తిరుమల ఆస్థాన మండపంలో మంగళవారం జరిగిన బ్రహ్మోత్సవాల ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆలయ, వసతి విభాగాల ఉద్యోగులను ఉద్దేశించి అదనపు ఈవో మాట్లాడుతూ, ప్రపంచం నలుమూలల నుండి ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వస్తుంటారని తెలిపారు. విభిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతికి చెందిన వ్యక్తులతో సేవా భావంతో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. యాత్రికులకు అవసరాలపై మెరుగైన సమాచారం అందించడానికి, టిటిడి యొక్క వివిధ కార్యకలాపాల గురించి తెలియజేయడానికి టిటిడి సమస్త సమాచారం తెలుసుకోవాలని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తద్వారా యాత్రికుల దృష్టిలో సంస్థ ప్రతిష్టను మెరుగుపరచడంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.అనంతరం అక్టోబరు నెలలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం కావాలని ఉద్యోగులను కోరారు. తర్వాత ఉద్యోగుల నుంచి ఆయన అభిప్రాయాన్ని స్వీకరించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పని చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, హరీంద్రనాథ్, ఆశాజ్యోతి, చీఫ్ పీఆర్వో డాక్టర్ టీ రవి తదితరులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలంలోని కాపు వీధిలో వున్న బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాపు వీధికి చెందిన పురోహితులు రమేష్ స్వామి, ధనలక్ష్మి దంపతులు సుమారు 15 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, పలకలను (విద్యా సామాగ్రి) వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం, ఆడిటర్ రామకృష్ణ,టి ఆర్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికరాణి ,ఫ్యాన్సీ స్టోర్ యజమాని మధు,పాఠశాల చైర్మన్ ముంతాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనం సాంకేతిక ప్రయోగశాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీ లో విహన్ ఎలక్ట్రిక్స్ స్పాన్సర్ చేసిన విద్యుత్ వాహన సాంకేతిక ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలశాల డీన్. వేను మాధవ్ మాట్లాడుతూ, ఈ ప్రయోగశాలల ద్వారా మా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతికతలపై అధ్యయనం చేయగలరన్నారు.

ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలో లాభాలు

కేవీకే శాస్త్రవేత్త టీ. రామ్‌కుమార్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వ్యవసాయంలో రోజు రోజుకు వస్తున్న నూతన సాంకేతికతను అలవరచు కుంటేనే రైతులు మంచి ఆదాయం పొందగలరని రాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రైతు రుణమేళా కార్యక్రమానికి హాజరైన రాస్ కే.వి.కే విస్తరణ శాస్త్రవేత్త టీ.రాము కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు తదితర అంశాల గురించి సమగ్ర వ్యవసాయ విధానం మొదలైన అంశాల గురించి,ప్రకృతి వ్యవసాయ విధానం, వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత వినియోగం గురించి వివరించారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే గ్రామ దేవత అయిన శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆలయం వద్ద పొంగల్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

పితృపక్షం అన్నదానంలో పాల్గొన్న టిడిపి నేతలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : శ్రీ తిరుచానూరు యోగిమల్లవరంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం జరిగిన పితృపక్ష అన్నదానం ఎనిమిదవ రోజు కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్, టిడిపి నేతలు ఊకా విజయకుమార్, శ్రీధర్ వర్మలు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 16 రోజుల పాటు నారద పీఠం ఆధ్వర్యంలో పితృపక్షం అన్నదానం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్నదానంలో పాల్గొన్న తిరుపతి టిడిపి నేతలు నరసింహ యాదవ్, ఒక విజయ్ కుమార్, శ్రీధర్ వర్మ లు మాట్లాడుతూ పితృపక్షాల సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున రుచికరమైన భోజనాల్ని అన్నదానంగా అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నారదపీఠం వ్యవస్థాపకులు దినేష్ స్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో వాచ్ మ్యాన్‌గా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి మంగళవారం సీపీఐ, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేయూత నందించారు. ఈ నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశారు. దీంతో పాటు రూ.2 వేలు ఆ కుటుంబ ఖర్చులకు ప్రజాసంఘాల నాయకులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, దయాకర్ నాయుడు జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, సామాజిక సేవ నాయకులు బాబు, కళ్యాణ్,శివ, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ముని చందు తదితరులు పాల్గొన్నారు.

మేకనూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర-గూడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమము ను అయ్యవారిపాలెం, మేకనూరు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన, పశు, మార్కెటింగ్ శాఖలకి సంబంధించిన ఉన్నత అధికారులు పాల్గొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వి. రమేష్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు తప్పని సరిగా పంట నమోదు చేసుకోని దానిని ఈ.కె.వై.సి ద్వారా నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఉద్యాన, ఎంజి. యన్ఆర్‌జియస్ ద్వారా అమలవు తున్న పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సుదర్శన్, ఎంపిటిసిలు , గ్రామ నాయకులు , వ్యవసాయ సహాయకురాలు గాయత్రి, .. శ్రీకాంత్ , రైతులు పాల్గొన్నారు.

యేరూరు గ్రామంలో ప్రజావేదిక

ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరు

విశాలాంధ్ర-చిల్లకూరు : తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం , చిల్లకూరు మండలపరిధిలోని యేరూరు గ్రామ పంచాయతీ లో మంగళవారం ప్రజావేదిక కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్ హాజరయ్యారు. యంయల్ ఏ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నా , ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 3 వేల రూపాయలు ఉన్న సామాజిక భద్రతా ఫింఛను 4 వేల రూపాయలకు పెంచి ఏప్రిల్, మే మరియు జూన్ మాసాలకు పెంచిన మొత్తం కలిపి 7 వేల రూపాయలు అందించారు. కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫింఛన్లను వృద్దాప్య, వితంతువులకు, దివ్యాంగులకు మరియు వివిధ వర్గాల లబ్ధిదారులవారికి 4 వేల రూపాయలు నుంచి 15 వేల రూపాయల వరకూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన ఘనత దేశంలో మరెక్కడా లేదన్నారు. ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. గర్భిణీ లకు శీమంతాలు , చంటిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్-కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వ్యవసాయ శాఖ జేడి ప్రసాద్, డిపివో వాణి, తహశీల్దార్ శ్రీనివాసులు , అన్ని శాఖ ల అధికారులు తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, చిల్లకూరు పట్టాభి రెడ్డి, పెజ్జాయి ప్రవీణ్ రెడ్డి, కమ్మవారిపాలెం నాయుడు, మాజి యంపిటిసి అన్నం మునిశేఖర్ గౌడ్,బిజెపి నాయకులు జడ్పీటీసీ మన్నెం శీనయ్య, వరగలి యంపిటిసి దారా కోటేశ్వరరావు, స్థానిక నాయకులు చేవూరు నాగరాజు, సర్పంచ్ కామాక్షి, మహిళ నాయకులు లీలావతి, శైలజ , సుప్రజ మరియు మండల టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు డిగ్రీ కళాశాలలో 27న జాబ్ మేళా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సీడాప్, డి ఆర్ డి ఎ సంయుక్తంగా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27 వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్,టీవీఎస్ ఇండోయిన్,బి జడ్ పిన్ సర్వ్ ప్రయివేట్ లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ బ్యాంక్ జోన్,అపోలో ఫార్మసీ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. ఈ జాబ్ మేళాకు 10 వ తరగతి నుంచి ఇంటర్, , ఐ ఐ టి,డిగ్రీ ఫెయిల్ లేదా పాస్ అయిన 18 నుంచి 35 ఏళ్ళ వయస్సు వున్న స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరు కావచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు రసూల్ (6300 954441), ధనంజేయులు (7993502145) లను సంప్రదించాల్సిన్నారు. నిరుద్యోగులు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

దక్కిలిలో ఇంటింటికి మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర- వెంకటగిరి: దక్కిలి మండలములోని శ్రీపురం గ్రామ పంచాయతీ నందు "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పరిపాలన గురించి ప్రజలకు వివరించి సచివాలయ అదనపు భవనములను ప్రారంభించి అనంతరం స్థానికముగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య , మండల రెవిన్యూ అధికారి, అభివృద్ధి అధికారిని, ఇతర మండల అధికారులు, సచివాలయ సిబ్బంది దక్కిలి మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు, గ్రామ నాయకులు చీర్ల అయ్యప్ప రెడ్డి, పునుగోటి మోహన్, చిన్నయ్య, కలపాటి వెంకటాద్రి, గంటా రామమూర్తి, సన్నిబోయిన వీరయ్య, మధుసూదన్ తదితర నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం లో పొలం పిలుస్తుంది. అనే కార్యక్ర మంలో వరదయ్యపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది ప్రతి మంగళవారం బుధవారాలలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు, పొలం బాట పట్టి ఆధునిక వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞానాన్ని పంట సాగుపై రైతులకు సూచనలు సలహాలు అందజేస్తారని డివిజనల్ అగ్రికల్చర్ ఆఫీసర్ కే సుబ్రహ్మణ్యం తెలిపారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఉత్పత్తి నికర ఆదాయాన్ని రైతులకు అందించడమే పొలం పిలుస్తుంది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని జనసేన పార్టీ అధ్యక్షులు చిరంజీవి యాదవ్,ఏ ఒ ద్వారకానాథ్, ఏ ఎఫ్ ఓ ప్రవీణ్ కుమార్, వి ఏ ఏ ప్రవీణ్ కుమార్, ఎంపీఈవోలు సోనియా, పద్మ ,ప్రశాంత్ రెడ్డి ప్రశాంత్ మార్కెట్ కమిటీ భాస్కర్ వెటర్నటీ డాక్టర్లు గౌరీ నాగేష్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి నరసరాజు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అత్యధిక దిగుబడి

విశాలాంధ్ర- చౌడేపల్లి : సేంద్రియ ఎరువులు వాడకంతో పొలాల్లో అత్యధిక దిగుబడి సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిని జ్యోతి అన్నారు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని గడ్డం వారిపల్లి పరికిదొన రైతు సేవ కేంద్రాల పరిధిలోని వ్యవసాయ పొలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వరిలో ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఏఎస్ఓ రామిరెడ్డి నాయక్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ మార్కెటింగ్ శాఖ విఏస్ఏ చంద్రకళ విఏఏ ప్రభావతి వేలూరు సుబ్రహ్మణ్యం చంగల్ రాయుడు నారాయణరెడ్డి నీలం రెడ్డి వాసుదేవ రెడ్డి ఈశ్వరయ్య రైతులు పాల్గొన్నారు

రైతుల శ్రేయస్సు ముఖ్య ఉద్దేశం

జీ.జే.యం ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవ నాయుడు

విశాలాంధ్ర - గుడిపాల: రైతుల శ్రేయస్సు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పశుసంవర్ధక శాఖ జెసి ప్రభాకర్ జీ.జే.యం ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవ నాయుడు అన్నారు మంగళవారం మండలంలోని బసవపల్లి శ్రీరంగంపల్లి పంచాయతీలో ఏవో మాధవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు ఫోర్జరీ కేసులో ఒకరు అరెస్టు

విశాలాంధ్ర- వెదురుకుప్పం: భూము లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఫోర్జరీ కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకట సుబ్బయ్య సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే మండలం లోని జక్కదన గ్రామ రెవెన్యూ గ్రామ లెక్కదాఖ లో గల సర్వే నెంబరు 513/16 లో 0.66 సెంట్స్ భూమి కి గల నకలి 1 బి అడంగల్ కాపీని తయారుచేసి పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు 13-09-2024 వ తేదీన తప్పుడు మరియు ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్నరని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అందులో ముద్దాయి అయిన గంటావారిపల్లి కి చెందిన ఎస్ జయచంద్ర రెడ్డి ని అరెస్ట్ చేసి పుత్తూరు కోర్టు కు తరలించినట్లు చెప్పారు. న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

- చిత్తూరు ఎంపీ, పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజాసంస్థల పరిష్కారానికి అధిక ప్రధాన ఇవ్వడం జరుగుతుంది, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు , పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ లు తెలిపారు. కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ఐరాల మండలం, నాంపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ నాంపల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్ళి 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను పంచి పెట్టారు. సందర్భంగా రైతాంగానికి ఎన్.ఆర్. ఈ.జి.ఎస్ అనుసంధానం చేయాలని ఎంపీ,శాసనసభ్యులను రైతులు కోరారు. దీనిపై స్పందించిన వారు అతి త్వరలోనే ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ అనుసంధానం చేసి రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తున్నామని, ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటిగా నేరవేర్చడంతో పాటుగా అవి ప్రజలకు చేరుతుందో లేదో అని నేరుగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఉన్న ప్రతి సమస్య పరిష్కరించడంలో మేము ఎప్పుడూ ముందు ఉంటామని, చెప్పిన విధంగానే ఫించన్ ను పెంచి అందిస్తున్నామని చెప్పారు. ఇక నాంపల్లి పంచాయతీలోని చెరువులు నిండేందుకు అవసరమైన కెనాల్స్ మరమ్మత్తులు చేసి నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు రైతులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. మంగళవారం చిత్తూరు రూరల్ మండలం తాలంబేడు పంచాయతీలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఉద్దేశించిన వ్యవసాయ విస్తరణ కార్యక్రమం పొలంపిలుస్తోంది ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే వారిని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తొమ్మిది ఏళ్లు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. దూరదృష్టితో హైటెక్ సిటీని కట్టారని, నేడు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. నేడు పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులను ఆదుకోవడానికి సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. తొలకరి చినుకులు కురుస్తున్న వేళ రైతు పొలంలో ఉత్సాహంగా పంటలు పండించడానికి లాభసాటి వ్యవసాయం చేయడానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో రైతుల కొరకు ఆరు రైతు బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ రూరల్ మండలం మాజీ ఎంపీపీ జయచంద్ర నాయుడు , రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు శశికర్ బాబు , రైతు సంఘం నాయకులు, రైతులు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి నెయ్యి పాపం వైసీపీదే

ముక్కంటి ఆలయ ప్రసాదాల నాణ్యతలో రాజీపడం : ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమల శ్రీవారి నెయ్యి పాపం వైసీపీదే నని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆరోపించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పరిపాలన భవనంలో సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. వైసీపీ నాయకులు తమ ఆదాయం కోసం శ్రీవారి పవిత్రతను మంట కలిపారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలపారని పరీక్షల్లో తేలడంతో శ్రీవారి భక్తులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. వైసీపీ వారి కారణంగా శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. అన్యమతస్థుడైన జగన్ పాపపు పనులతో హైందవులను అవమానించారని... ఆయన చేసిన నేరాలకు శిక్షగా ఉరితీయాలని సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారని తేలడంతో.... శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ప్రసాదాలపై కూడా దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ంలో కూడా గత పాలకులు కల్తీ నెయ్యి సరఫరా చేశారని ఆరోపించారు. వైష్ణవి డైరీ నుంచి ముక్కంటి ఆలయానికి నెయ్యి సరపరా అవుతుండగా... గత పాలకులు నకిలీ వైష్ణవి డైరీ పేరిట నాసిరకం నెయ్యిని సరఫరా చేశారని మండి పడ్డారు. వైష్ణవి డెయిరీకి మంచి గుర్తింపు ఉందని... తాను ఎమ్మెల్యే అయ్యాక నకిలీ వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి ఆపేసి... అసలైన కంపెనీ నుంచి నెయ్యి దిగుమతి చేసుకున్నట్లు మీడియాకు వివరిం చారు. ఇకపై ముక్కంటి ఆలయానికి వచ్చే నెయ్యి, ఫలసరుకుల నాణ్యత పై విజిలెన్స్ కమిటీతో తనిఖీలు చేయిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన నెయ్యి, పలసరుకుల కొనుగోలు అవినీతిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జి ఈవో చంద్రశేఖర్ ఆజాద్, ఏఈఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ కులస్తులే సెలూన్లు నిర్వహించాలి

- ఇతర మతస్తులు ఈ వృత్తి కొనసాగించకూడదు
- కార్పొరేట్ సెలూన్లకు దీటుగా ఇక్కడి వారికి ఒక్కొక్క షాపుకి రూ.50 లక్షలు సబ్సిడీతో ఆదుకొని ప్రభుత్వం తోడ్పడాలి
- రాష్ట్ర సంచారజాతుల సంఘం అధ్యక్షుడు పూసల రవి

విశాలాంధ్ర - పలమనేరు : మండల కేంద్రంలో మున్సిపల్ కార్యాల యం వద్ద మంగళవారం నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్ష కార్యదర్శ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు.మా పనిని ఇతర కులాల వారు నిర్వహించవద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం పలమనేరు అధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ, మేము పుట్టినప్పుడు నుంచి ఇప్పటివరకు కూడా ఇదే వృత్తిలో కొనసాగుతున్నాము బయట ప్రాంత వ్యక్తులు మా పర్మిషన్ లేకుండా ఇక్కడ షాపులు నిర్వహిస్తు న్నారు.దానివల్ల మేము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాము దీనిపై అధికారులు స్పందించాలి ముఖ్యంగా మాకు న్యాయం చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ కోరుతున్నామ న్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంచార జాతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పూసల రవి మద్దతు పలికి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు శుభకార్యాలు ఆచారాలు నాయి బ్రాహ్మణుల కులం లేకపోతే జరగవు అంటే అతిశయోక్తి కాదు. అలాంటిది ఇప్పుడు కులాలకు వీరి కమిటీకి సంబంధం లేకుండాకార్పొరేట్ స్టైల్లో లక్షలు వీచించి హెయిర్ కట్ సెలూన్లు వెలుస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం పట్టించుకుని ఒక్కొక్క షాపుకు 50 లక్షల రూపాయల సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేసి వీరిని ఆదుకోవాలని కోరారు.అంతేకాకుండా కులవృత్తులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి బయట ప్రాంత వ్యక్తులు ఇతర కులస్తులు ఈ పని చేయడంతో వీరు ఆర్థికంగా వెనుకబడుతున్నారని కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని వీరికి న్యాయం చేయాల్సిందిగా కోరారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పరిశోధనాధ్యయనం చేపట్టిన మధ్యప్రదేశ్ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - కుప్పం : ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పరిశోధన, అధ్యయనం కార్యక్రమం ను మధ్యప్రదేశ్ కు చెందిన శాస్త్రవేత్తలు7మంది ,రైతులు 4 మంది కుప్పం మండలం శీగలపల్లె లో చేపట్టారు. జెడ్ బి ఎన్ ఎఫ్ పద్ధతులు ఆచరిస్తున్నటువంటి రైతు కృష్ణమూర్తి పొలం లోని పంటలు పరిశీలించారు . పొలంలో సమీకృత వ్యవసాయం ఏటీఎం, ఏ గ్రేడ్ పద్ధతులలో కూరగాయల సాగు, వేరుశెనగలు యూనివర్సల్ మోడల్, ఎన్ పి ఎం పద్ధతులు చూడడం పరిశీలించారు. ఎస్ హెచ్ జి మహిళ సంఘ సభ్యులతో స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి గురించి , సంఘం సభ్యులతో వారి ఆదాయాలు , పొదుపులు అప్పులు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది అదే విధంగా వారు కూడా అభివృద్ధి సాధించడానికి మార్గదర్శకంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది వ్యవసాయం గురించి మధ్యప్రదేశ్ బృందం అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏ గ్రేడ్ మోడల్, ఎన్ పి ఎం షాపు గురించి అడిగి తెలుసుకొన్నారు. అదేవిదంగా గుడ్లనాయ నిపల్లి సమీపంలోని ఇక్బాల్ బాషా ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్షేత్రాన్ని పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయంపై వారు చాలా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు తెలిపారు . ఈ కార్యక్రమం లో సిబ్బంది డా. పుష్ప , యశ్వంత్ , రాజేష్, గురు ప్రసాద్ ,నాంచారమ్మ , కల్పన మండలంలోని క్యాడర్లు నాగరాజు , వెంకటేష్, మెంటార్లు, మహిళ సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.